క్లుప్తంగా

శ్రీరాంపురంలో వైద్యశిబిరం



శిబిరంలో సేవలందిస్తున్న వైద్యుడు

లక్కవరపుకోట: మండలంలోని శ్రీరాంపురం గ్రామ సమీపంలోని స్టీల్ ఎక్స్ఛేంజ్ ఇండియా లిమిటెడ్ కర్మాగారం కాలనీ ఆస్పత్రి సమీపంలో గురువారం వైద్యశిబిరం నిర్వహించారు. మంగళపాలెం గ్రామంలోని గురుదేవ చారిటబుల్ ట్రస్టు ఆస్పత్రి వైద్యులు శ్రీరాంపురం,కొత్తపాలెం,రెల్లిగౌరమ్మపేట గ్రామాల నుంచి శిబిరానికి వచ్చిన 80 మందికి వివిధ వైద్య పరీక్షలు చేశారు. అవసరమైన వారికి ఉచితంగా మందులు అందజేశారు. స్టీల్ ఎక్స్ఛేంజ్ ఇండియా లిమిటెడ్ ప్రతినిధులు బాలకృష్ణ, గాంధీ ,కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగుల సంక్షేమానికి కృషి



ప్రత్యేక అవసరాల చిన్నారులకు ట్రైసైకిళ్లు అందజేస్తున్న ఎంపీపీ హైమావతి

గంట్యాడ: దివ్యాంగుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తోందని, వారి అభ్యున్నతికి ప్రభుత్వం అన్ని విధాలా సహాయ సహకారం అందిస్తోందని ఎంపీపీ పీరుబడి హైమావతి అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ప్రత్యేక అవసరాల చిన్నారులకు ప్రభుత్వం సమకూర్చిన ట్రైసైకిళ్లు, వీల్‌చైర్లను గురువారం పంపిణీ చేశారు.ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ దివ్యాంగులకు ప్రభుత్వం ఉచితంగా సదరం సర్టిఫికెట్లు చేయించి పింఛను మంజూరు చేస్తోందని, ఉపకరణాలు, ఉచితంగా బస్సు పాసులు అందిస్తోందని, అన్ని సౌకర్యాలు కల్పిస్తోందని చెప్పారు. ఎంపీడీఓ పి.భవాని, ఎంఈఓ విజయలక్ష్మి, వైఎస్సార్‌సీపీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు పీరుబండి జైహింద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

సామూహిక ఉపనయనాలు



ఆశ్రమంలో సామూహిక ఉపనయనాలు

జామి: మండలంలో విజినిగిరి యోగ చైతన్య సంస్థ ఆశ్రమంలో యోగా ట్రస్టీ టి.ఎల్.నరసింహులు ఆధ్వ ర్యంలో 60 మంది చిన్నారులకు గురువారం సామూహి క ఉపనయనాలు నిర్వహించారు. కుల,మత బేధాలు లేకుండా ఉపనయనాలు చేశారు. అలాగే 120 మందికి గాయత్రీ మంత్రోపదేశం చేశారు. యోగా గురువు రాపర్తి రామారావు ఆశీస్సులతో ఈ కార్యక్రమం నిర్వహించామని నిర్వాహకులు తెలిపారు. అనంతరం ప్రసాదవితరణ చేశారు.

వైభవంగా ఆలయ పునః ప్రతిష్ట



పూర్ణకలశాన్ని ఆలయానికి తీసుకువస్తున్న ఆలయ ధర్మకర్త

దత్తిరాజేరు: మండలంలోని రామచంద్రాపురంలో గ్రామ దేవత బంగారమ్మతల్లి ఆలయాన్ని స ర్పంచ్ బేత శ్రీదేవి కుటుంబ సభ్యులు పునర్నిర్మించారు. మూ డురోజుల పాటు నిర్వహించనున్న ఆలయ పునః ప్రతిష్టోత్సవాలు గురు వారం ప్రారంభమయ్యాయి. తొలిరోజు అమ్మ వారి ప్రతిమను ఆలయ ధర్మకర్త బేత రవి, గ్రామపెద్దలతో కలిసి వేదపండితుల సమక్షంలో ప్రతిష్టించారు. అనంతరం ప్రత్యేక పూజలు చేశారు. రెండో రోజు గోపురంపై పూర్ణ కలశం ప్రతిష్టించనున్నట్లు ఆలయ ధర్మకర్త తెలిపారు.

మౌలిక సదుపాయాలకు అధిక ప్రాధాన్యం



సీసీ రోడ్డును ప్రారంభిస్తున్న ఎంపీపీ వెంకటనరసమ్మ

చీపురుపల్లిరూరల్: గ్రామాల అభివృద్ధి, మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తోందని ఎంపీపీ ఇప్పిలి వెంకటనరసమ్మ అన్నారు. పుర్రేయవలసలో ప్రధాన రహదారి నుంచి ప్రాథమిక పాఠశాలకు రూ.6 లక్షల మండల పరిషత్ నిధులతో నిర్మించిన సిమెంట్ రోడ్డును గురువారం ఆమె ప్రారంభించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ ప్రధాన రహదారి నుంచి కాలిబాటలో పాఠశాలకు వెళ్లేందుకు విద్యార్థులు ఇబ్బందులు పడేవారని, సమస్య తమ దృష్టికి రావడంతో సీసీ రోడ్డుకు నిధులు మంజూరు చేయించామని చెప్పారు. రోడ్డుకు స్థలం ఇచ్చి సహకరించిన రైతులకు కృతజ్ఞతలు తెలిపారు.ఎంపీడీఓ రామకృష్ణరాజు,మాజీ సర్పంచ్ కంది పాపినాయుడు, నాయకులు జమ్ము అప్పలనాయుడు,శ్రీరాములు,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఘనంగా గణతంత్ర వేడుకలు



చీపురుపల్లి: తహసీల్దార్ కార్యాలయం వద్ద వేడుకల్లో ఎంపీ బెల్లాన చంద్రశేఖర్, అధికారులు

గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని మువ్వన్నెల జెండా వాడవాడలా రెపరెపలాడింది. ప్రభుత్వ కార్యాలయాలు, ఆస్పత్రు లు, కోర్టులు, పోలీస్ స్టేషన్‌లు, ప్రభుత్వ, ప్రైవేటు విద్యాలయాల్లో గణతంత్ర వేడుకలను గురువారం ఘనంగా నిర్వ హించారు. జాతీయ పతాకాన్ని జడ్జిలు, అధికారులు, ఉపాధ్యాయులు, అధ్యాపకులు ఆవిష్కరించారు. ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. రాజ్యాంగ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. పాఠశాలల్లో విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు, పిరమిడ్ ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. చీపురుపల్లిలో నిర్వహించిన వేడుకల్లో ఎంపీ బెల్లాన చంద్రశేఖర్, ఎల్.కోటలో ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు, ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు, కొత్తవలస మండలం రామలింగపురంలో నిర్వహించిన వేడుకల్లో కొప్పలవెలమ కార్పొరేషన్ ఛైర్మన్ నెక్కల నాయుడుబాబు పాల్గొన్నారు. – సాక్షి నెట్ వర్క్

తహసీల్దార్ కార్యాలయాల్లో..



మెరకముడిదాం: జాతీయపతాకానికి వందనం చేస్తున్న తహస్లీలార్ రత్నకుమార్, నాయకులు



గుర్ల: జెండా ఎగురవేస్తున్న తహసీల్దార్ పద్మావతి, ప్రజాప్రతినిధులు



బొండపల్లి: జెండా వందనం చేస్తున్న తహసీల్దార్ శ్రీనివాస్‌మిశ్రా, ప్రజాప్రతినిధులు



గజపతినగరం: జెండా ఎగురువేస్తున్న తహసీల్దార్ ఎం.అరుణకుమారి



దత్తిరాజేరు: జెండా ఎగురవేస్తున్న తహసీల్దార్ రమేష్, ప్రజాప్రతినిధులు



జామి: జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న తహసీల్దార్ హేమంత్‌కుమార్



ఎస్.కోట: జెండా ఎగురవేస్తున్న తహసీల్దార్ శ్రీనివాసరావు

గంట్యాడ: జెండాకు సెల్యూట్ చేస్తున్న తహసీల్దార్ ప్రసన్న రాఘవ

కొత్తవలస: జెండా ఎగురవేస్తున్న తహసీల్దార్ ప్రసాదరావు

మండల పరిషత్ కార్యాలయాల్లో..



బొండపల్లి: జెండా వందనం చేస్తున్న ఎంపీపీ చలం నాయుడు,జెడ్పీటీసీ సూర్యప్రకాశరావు



చీపురుపల్లి రూరల్: గరివిడిలో జెండా వందనం చేస్తున్న అధికారులు,ప్రజాప్రతినిధులు



గజపతినగరం: జెండా ఎగురవేస్తున్న ఎంపీడీఓ కిశోర్‌కుమార్

చీపురుపల్లి: వందనం చేస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు

వేపాడ: మాట్లాడుతున్న ఎంపీడీఓ పట్నాయక్



గజపతినగరం: కోర్టు ఆవరణలో జెండా ఆవిష్కరణ చేస్తున్న జడ్జి బి.కనకలక్ష్మి



శృంగవరపుకోట: మున్సిఫ్‌కోర్టులో జాతీయ పతాకానికి వందనం చేస్తున్న న్యాయమూర్తి ఎస్.వాణి



లక్కవరపుకోట: ఎంపీడీఓ కార్యాలయంలో నిర్వహించిన వేడుకల్లో ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు, ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు



చీపురుపల్లి రూరల్ : గరివిడి మండలం తాటిగూడ ఉన్నత పాఠశాలలో విద్యార్థుల పిరమిడ్ విన్యాసం

విద్యాలయాలు, ఇతర కార్యాలయాల్లో



చీపురుపల్లి రూరల్ : గరివిడి అవంతి కళాశాలలో జెండా వందనం చేస్తున్న ప్రిన్సిపాల్,అధ్యాపకులు

చీపురుపల్లి రూరల్: గరివిడి మండలం కొండపాలెం హైస్కూల్‌లో విద్యార్థులకు బహుమతుల ప్రదానం



కొత్తవలస రూరల్: రామలింగపురంలో స్కూల్‌లో మాట్లాడుతున్న వెలమ కార్పొరేషన్ చైర్మన్



గంట్యాడ: కేజీబీవీలో జెండా వందనం చేస్తున్న ఎంపీపీ హైమావతి, ఉపాధ్యాయినులు



కొత్తవలస: కొత్తవలస మేజర్ పంచాయతీ కార్యాలయం వద్ద వేడుకలు



ఎల్.కోట: ఎస్‌బీఐ వద్ద జెండా ఎగురువేస్తున్న మేనేజర్



వేపాడలో అంబేడ్కర్ విగ్రహానికి నివాళి అర్పిస్తున్న ఎస్‌ఐ రాజేష్ దళితనేతలు



చీపురుపల్లి: మేజర్ పంచాయ తీ కార్యాలయం వద్ద వేడుక ల్లో ప్రజాప్రతినిధులు



శృంగవరపుకోట: అంబేడ్కర్ విగ్రహానికి ఎమ్మెల్యే శ్రీనివాసరావు, తదితరుల నివాళి

పోలీస్ స్టేషన్‌లలో..



చీపురుపల్లి: పేదలకు పళ్లు, రొట్టెలు పంపిణీ చేస్తున్న సీఐ సంజీవరావు, ఎస్‌ఐ సన్యాసినాయుడు



గజపతినగరం: జెండా ఎగురవేస్తున్న సీఐ అప్పల నాయుడు



చీపురుపల్లి: గరివిడి డీఎస్పీ కార్యాలయంలో జెండా వందనం చేస్తున్న పోలీసులు

అభివృద్ధి పనులకు భూమి పూజ



గుర్ల: శ్మశాన వాటిక అభివృద్ధి పనులకు భూమిపూజ చేస్తున్న ఎంపీపీ ప్రమీల



చీపురుపల్లిరూరల్: గ్రావెల్ రోడ్డు పనులకు భూమిపూజ చేస్తున్న నాయకులు

గుర్ల: మండలంలోని పాలవలస గ్రామంలో రూ.5 లక్షలతో చేపట్టనున్న శ్మశాన వాటిక అభివృద్ధి పనులకు ఎంపీపీ పొట్నూరు ప్రమీల గురువారం భూమిపూజ చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు పొట్నూరు సన్యాసినాయుడు, రౌతు రామునాయుడు, పెదమజ్జి అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

రూ.8 లక్షలతో గ్రావెల్ రోడ్డు

చీపురుపల్లిరూరల్: మండలంలోని కర్లాం గ్రామంలో పంటపొలాలకు గ్రావెల్ రోడ్డు నిర్మాణానికి వైఎస్సార్‌సీపీ మండల నాయకుడు ఇప్పిలి అనంతం, ఆ పార్టీ మండల అధ్యక్షుడు వలిరెడ్డి శ్రీనివాసుల నాయుడు, ఏఎంసీ ఛైర్మన్ దన్నాన జనార్దన్ గురువారం భూమిపూజ చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామం నుంచి పంట పొలాలకు సరైన దారి లేక రైతులు ఇబ్బందులు పడుతున్నారని స్థానిక వైఎస్సార్‌సీపీ నాయకుడు బాణాన శ్రీనివాసరావు,బాణాన రమణ తమ దృష్టికి తీసుకువచ్చారని అన్నారు, రైతుల ప్రయోజనార్థం రూ.8 లక్షల ఉపాధి హామీ నిధులు మంజూరు చేయించి, రోడ్డు నిర్మిస్తున్నట్లు చెప్పారు.సచివాలయ కన్వీనర్ల కో-ఆర్డినేటర్ సువ్వాడ అప్పలనాయుడు, బాలి లక్ష్మీనారాయణ, కిషోర్, సీతంనాయుడు, రుషి, మల్లి తదితరులు పాల్గొన్నారు.

నేడు కేంద్ర బృందం పర్యటన

వేపాడ: మండలంలోని వీలుపర్తి గ్రామంలో కేంద్ర బృందం శుక్రవారం పర్యటించనుందని ఎంపీడీఓ పట్నాయక్ గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 గంటలకు కేంద్ర వీలుపర్తిలో ఉపాధి పనులను పరిశీలిస్తారని, మండల అధికారులంతా హాజరు కావాలని కోరారు.

ఆలయాల నిర్మాణానికి శంకుస్థాపన



శృంగవరపుకోట: సాయి మందిరంలో జిల్లెళ్లమూడి అమ్మ ఆలయ నిర్మాణానికి శంకుస్థాపన పూజలు

లక్కవరపుకోట: మండలంలోని కొట్యాడ గ్రామంలో వేంకటేశ్వరస్వామి ఆలయ నిర్మాణానికి సర్పంచ్ కొట్యాడ దేవి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాస రావు, ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు గురువారం శంకుస్థాపన చేశారు. కార్యకర్మంలో ఎంపీపీ గేదెల శ్రీనివాసరావు, ఎస్.కోట వైస్ ఎంపీపీ ఇందుకూరి సుధారాజు, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

జిల్లెళ్లమూడి అమ్మ ఆలయ నిర్మాణానికి..

శృంగవరపుకోట: స్థానిక పెదఖండేపల్లి రోడ్డులో ఉన్న సాయి మందిరంలో జిల్లెళ్లమూడి అమ్మ ఆలయ నిర్మాణానికి గురువారం శంకుస్థాపన చేశారు. జిల్లెళ్లమూడి శ్రీమన్నారాయణ పర్యవేక్షణలో బి.శ్రీనివాసరావు,సాయమ్మ దంపతులు పూజలు చేశారు. వారణాసి ధర్మసూరి, సంస్కృత పండితులు భాస్కరశర్మ, కస్తూరి దంపుతులు, పుణ్యగిరి దేవస్థానం బోర్డు డైరెక్టర్ సత్యసాయి పాల్గొన్నారు.

ఆకట్టుకున్న బళ్ల వేషాలు



తీర్థంలో ఏర్పాటు చేసిన బళ్ల వేషాల ప్రదర్శన

వేపాడ: మండలంలోని బల్లంకి గ్రామంలో మూడు రోజుల పాటు నిర్వహించనున్న మరిడిమాంబ తీర్థమహోత్సవం గురువారం ప్రారంభమైంది. భక్తులతో అర్చకులు మేడపాటి కిశోర్‌శర్మ ప్రత్యేక పూజలు చేయించారు. డప్పువాయిద్యాలతో అమ్మవారి ఊరేగింపు నిర్వహించారు. తీర్థం సందర్భంగా రామాయణ, మహాభారత ఘట్టాల నేపథ్యంతో ఏర్పాటు చేసిన బళ్ల వేషాలు భక్తులను ఆకట్టుకున్నాయి, బల్లంకి చుట్టపక్క గ్రామాలు బానాది, ఎం.శింగవరం, నీలకంఠరాజపురం, భర్తవానిపాలెం, జమ్మాదేవిపేట, పెదగుడిపాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా వల్లంపూడి పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

ఆర్‌ఓ ప్లాంట్ ప్రారంభం



వాటర్ ప్లాంట్‌ను ప్రారంభిస్తున్న సర్పంచ్ కుమార్

చీపురుపల్లిరూరల్(గరివిడి): గరివిడి మండలంలోని అర్తమూరు ప్రాథమికోన్నత పాఠశాలలో సర్పంచ్ పొన్నాడ కుమార్ తన సొంత నిధులు రూ.70 వేలతో ఆర్‌ఓ ప్లాంట్ ఏర్పాటు చేశారు. దీన్ని ఎంపీటీసీ పతివాడ గురునాయుడుతో కలిసి గురువారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ విద్యార్థులకు స్వచ్ఛమైన తాగునీరు అందించాలనే ఉద్దేశంతో వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేశామని అన్నారు. ఉపాధ్యాయులు, నాయకులు గంగుపల్లి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

గాంధీజీ కలలుగన్న గ్రామస్వరాజ్యం సాకారం

- 'గడప గడపకు మన ప్రభుత్వం' లో ఎమ్మెల్యే కడుబండి



మహిళకు పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు

లక్కవరపుకోట: ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి గ్రామ సచివాలయ, వలంటీర్ వ్యవస్థ ఏర్పాటు చేసి గాంధీజీ కలలుగన్న గ్రామ స్వరాజ్యాన్ని సాకారం చేశారని ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు అన్నారు. మండలంలోని రంగరాయపురం గ్రామంలో గురువారం 'గడప గడపకు మన ప్రభుత్వం' నిర్వహించారు. ఎమ్మెల్యే ఇంటింటికీ వెళ్లి ప్రజలకు పథకాలను వివరించడంతో పాటు వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గ్రామస్తులు తెలిపిన సమస్యలను కొన్ని అక్కడికక్కడే పరిష్కరించారు. మరికొన్నింటి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం ఆయన మాట్లాడతూ సచివాలయ వ్యవస్థ ద్వారా ప్రభుత్వ సేవలన్నీ గ్రామాల్లోనే అందుతున్నాయని, వలంటీర్ల ద్వారా ఇంటి వద్దకే పథకాలు అందుతున్నాయని అన్నారు. పేద, బడుగు, బలహీన వర్గాల ఆర్థికాభివృద్ధే ధ్యేయంగా దేశంలో ఏ రాష్ట్రంలో అమలు కానన్ని సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని చెప్పారు. నాడు-నేడులో భాగంగా పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలు, కళాశాలలు, ఆస్పత్రులను అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. ఎంపీపీ గేదెల శ్రీనివాసరావు, మాజీ సర్పంచ్ డేగల సాయిలక్ష్మి, చందులూరు ఎంపీటీసీ యడ్ల కిశోర్‌కుమార్,పార్టీ నాయకులు జగ్గన్నదొర తదితరులు పాల్గొన్నారు.

వసంత పంచమి పూజలు



పూజలు అందుకుంటున్న రాజరాజేశ్వరీ దేవి



సాయి సిద్ధార్థ కళాశాలలో సరస్వతీ దేవికి పూజలు

బొండపల్లి: వసంత పంచమిని పురస్కరించుకుని మండలంలోని పలు దేవాలయాలతో పాటు, విద్యా సంస్థల్లో జ్ఞాన సరస్వతీ దేవికి గురువారం ఘనంగా పూజలు నిర్వహించారు. బోడసింగిపేట సాయిసిద్ధార్థ కళాశాలలో కళాశాల కరస్పాండెంట్ శీరం రెడ్డి పెద్దినాయుడు, శారదానాయుడు ఆద్వర్యంలో సరస్వతీ దేవికి వేదపండితుల సమక్షంలో విద్యార్థులతో పూజలు చేయించారు. దేవుపల్లి రాజరాజేశ్వరీ దేవి ఆలయంలో దూసి శ్రీధర్ శర్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు.